# టూ లేట్

బేహార్ పద్మరాజు

పది రోజులు ఆఫీసు పనిమీద హైద్రాబాదు వెళ్ళివచ్చేసరికి  సృజన పెళ్ళి శుభలేఖ వచ్చింది ఆశ్చర్యపోయాను, తెల్లబోయాను సృజనకు పెళ్ళా? తనకు తెలియకుండా, తనని అడగకుండానే! తనకు చెప్పకుండానే! ఏమిటిది? ఎందు కిలా జరుగుతూంది?

ఇంత తొందరగా సృజనకు సంబంధం ఎందుకు కుదుర్చుకున్నారు? కనీసం అమ్మా వాళ్ళయినా వ్రాయలేదేమిటి?

ఆత్రుతగా వరుడి పేరు చూసాను ఎవడో పవన్‌కుమార్‌ట ఎవడయితే నా కెందుకు? అసలిలా ఎందుకు జరిగిందన్నది నా బాధ! ఆలోచించి తల బ్రద్దలయింది ప్రయాణం చికాకుకు తోడు అదో చికాకు సంగతేమిటో తెలియని బాద భరించరానిదయింది

ఎల్లుండి రాత్రి పెళ్ళి! పెళ్ళికి వెళ్ళాలా? ఎందుకు? నాకేం అవసరం? మాట మాత్రమైనా చెప్పకుండా పెళ్ళిచేసుకుంటున్న వాళ్ళింటికి నేనెందుకు వెళ్ళాలి? పెళ్ళికి ఒప్పుకునే ముందు  కనీసం సృజనయినా ఉత్తరం ముక్క వ్రాసి నీ అభిప్రాయం ఏమిటని అడిగితే ఎంత బాగుండేది! తర్వాత చేసుకోవచ్చుగా ఆ పెళ్ళి కనీసం అమ్మయినా, నాన్నయినా వ్రాయొచ్చుగా? వాళ్ళకు తెలియదేమో!

తలచుకున్నకొద్దీ ఒళ్ళు మండుతోంది, అందరిమీద కోపం వస్తోంది ఏదో కసి, ఉడుకుమోత్తనం వస్తున్నాయి మనస్సంతా అవ్యక్తమైన బాధతో నిండింది ఎవరిని ఏమనాలో, ఎవరిది తప్పో, ఎందు కిలా జరిగింది? అన్న ప్రశ్నలు, సందేహాలు మనస్సుని పిండేస్తున్నాయి

స్నానం అన్నా చేయకుండా అలా పక్కమీద వ్రాలిపోయాను పెళ్ళికి వెళ్ళకుండా, అసలు సంగతి తెలియకుండా బాధపడుతూ కూర్చోవటంకంటే వెళ్ళి సంగతేమిటో తెల్సుకోవటం మంచిదేమో! కష్టమైన సంగతి తెలిసినా భరించగలననిపించింది

ఎల్లుండి రాత్రి పెళ్ళి! రాత్రి ట్రయిన్ ఎక్కితే ఎల్లుండి ప్రొద్దుట చేరగలను ఆ ఆలోచన వచ్చాక యింకా ఆలశ్యం చెయ్యలేదు

రాత్రి ట్రయిన్ ఎక్కాక మనస్సు కాస్త స్థిమితపడింది ఆరాటం, ఆందోళన కాస్త తగ్గినట్లనిపించింది

* * *

రిక్షా సందు మలుపుతిరగకుండానే బాజాలు గట్టిగా విన్పిస్తున్నాయి రిక్షా దిగాను రాటలు పందిళ్ళు, రంగవాటికలు, చాందినీలు, కుర్చీలు అంతా అట్టహాసంగానే వుంది వీధి పందిరి

పందిట్లో స్నాతకం అవుతోంది నేను లోపలికి వెళ్ళేసరికి హడావుడిగా తిరుగుతున్న మావయ్య ముఖం అదోలా అయింది పైనున్న జరీ కండువాతో మొహం తుడుచుకుంటున్నట్లు తన మొహం చాటుచేసుకున్నాడు నేను ముందుకు వెళ్ళటం చూసి, అప్పుడే నన్ను చూసినట్లు ఆశ్చర్యంగా ముఖంపెట్టి నవ్వాడు!

ఏరోయ్ బావుందా ప్రయాణం? నిన్న సాయంత్రానికి కూడా రాకపోతే యింక రావనుకున్నాం! అన్నాడు

రావనుకున్నాం! అన్న మాటలో ఎలా వచ్చావు? అన్న అర్థం విన్పించింది నాకు

పద, పద లోపలికి వెళ్ళి కాఫీ గట్రా త్రాగి స్నానం చెయ్యి అంటూ యింకో ప్రక్కకు వెళ్ళిపోయాడు

నాల్గడుగులు వేసాను లోపలికి

పందిట్లో అమ్మ నన్ను చూసి గబగబా లేచివచ్చింది

రాజా వచ్చావా? అంది

తర్వాత నెమ్మదిగా రావనుకున్నాను అంది



"నాన్నగారేరమ్మా?"

"కాలేదు నేను ఒక్కడ్నే వచ్చాను " అంటూ నా ముఖంలోకి అదోలా చూసింది

ఇంతలో ఏదో పట్టుకుని అటు వెడుతున్న అత్తయ్య నన్ను చూసి గతుక్కుమంది అందో లేక నాకలా అన్పించిందో ఏమయ్యా వచ్చావు?' అంటూ దీర్ఘం తీసింది

నాకు ఒళ్ళుమండింది అందరూ ఒకటేమాట! వచ్చావు! అంటూ రాననుకున్నారా? ఎందుకు రాకూడదూ లేక ఏమొహంపెట్టుకుని వచ్చావు అని అడగటమా యిది! సృజనకు పెళ్ళవుతుంటే ఓర్వలేననుకున్నారా? చూసి ఏడ్చుకుంటా ననుకున్నారా?

ఒళ్ళు మండుతున్నా నవ్వుతూనే అన్నాను ఏం రావద్దనుకున్నారా? రాకూడదనుకున్నారా? రాలేననుకున్నారా? నవ్వుతూ అన్నా ఆ మాటల్లో వున్న కఠినత నాకే వినబడింది

అత్తయ్య ముఖం అదోలాపెట్టింది అయ్యో! రావద్దనుకుంటే శుభలేఖెందుకేస్తాం? నీలాంటి ఆఫీసరు రాతగడానికి సరిపోరని నీ వనుకోవాలిగాని, మేమెలా అనుకుంటా మయ్యా?

ఓహో! నా ఆఫీసర్‌తనం ఈవేళ క్రొత్తగా తెల్సినట్టుంది కయ్యానికి కాలుదువ్వాను

వసుంధికాబోలు అత్తయ్య నవ్వేసింది పోట్లాటకి వచ్చినట్టున్నాడు వదినా మీ అబ్బాయి అడపడుచుకి ఎర్పాటు చేసింది

పోట్లాటకు రావల్సిన అవసరం వాడికేమిటి వదినా! అమ్మ అర్ధవంతంగా నావైపు చూస్తూ అంది

సరేగాని, పదవోయి - కాఫీ అది త్రాగి స్నానం చెయ్యి మీ అబ్బాయిసంగతి చూడమ్మా వదినా! అంతా అయ్యాక యిప్పుడు మన వాదన ఎందుకు? గుంభనంగా అంది అత్తయ్య వెడుతూ

అమ్మ నావైపు, అత్తవైపు చూసింది 'చూసావా ఆ మాటలు' అన్నట్టు

నాకంతా అయోమయంగావుంది ఇద్దరూ ఒకరిని మించిన ఒకరిని గూఢంగా మాట్లాడిన ఆ మాటల్లో నాక్కావలసిన జవాబు ఏదీ దొరకలేదు

'పదరా' అంది అమ్మ లోపలికి దారితీస్తూ నా పెట్టె, బెడ్డింగు చుట్టాలకని యిచ్చిన గదిలో పెట్టింది ఇద్దరూ వంట పందిట్లోకెళ్ళాం!

పంతులుగారూ! మా వాడొచ్చాడు. కాస్త కాఫీ కలిపి యిద్దురూ!" వంటాయనతో అంది అమ్మ

తమరి అబ్బాయిగారా? ఏం చేస్తున్నారు? ' వంటాయన ప్రశ్నలు, అమ్మ జవాబులు ఏమీ నా తలకెక్కటం లేదు నా కళ్ళు చుట్టూ ఆరాటంగా చూస్తున్నాయి కావల్సిన మనిషి కనబడక నిరుత్సాహం వేసింది

ఉప్మా చల్లారిపోయినట్టుంది తింటావా?

వద్దన్నాను అమ్మని అడగాలి యిలా ఎందుకు జరిగిందో? చుట్టూ మనుష్యులు ఎలా అడగాలి?

నిక్షేపంలాంటి మేనరికం వుండగా పై సంబంధం చేస్తున్నారేం?

వంట హెడ్డుకాబోలు సావకాశంగా కత్తిపీటముందు కూర్చుని కూరలు తరిగి పోస్తున్నాడు

ఉంటేమాత్రం అన్నీ జరుగుతాయా" ఎవరు కెవరు రాసిపెట్టారో!

అమ్మ నావైపు చూస్తూ అంది నేను చూపులు తప్పించాను

స్నానం చేసావ్, నమ్మా చిరాగ్గావుంది

వదినా వెంట గదిలోకి వచ్చింది

పెట్టెలు బెడ్డింగులు, పక్క చుట్టలతో గదంతా నిండివుంది పెట్టెతీసి సబ్బు బట్టలు వగైరా తీసాను ఆ గదిలో ఎవరూ లేరు అమ్మని అడగటానికి యిదే మంచి సమయం

కానీ

సృజన ఏదమ్మా కనబడదు? ఒకసారిగా మరొకటడిగాడు

'పెళ్ళికూతురుకదా స్నాతకం చూడకూడదు గదిలో ఎక్కడో కూర్చుని వుంటుంది అమ్మ అటూ యిటూ చూసింది నా దగ్గరికి జరిగింది

చూసావురా ఏం చేసారో వీళ్ళు?' రహస్యంగా చెప్పినట్టు అంది

ఏం చేసారు? తెలియనట్టు అమాయకంగా అడిగాను

ఏం చేయడమేమిటి? చిన్నప్పటినుంచి సృజనని నీ కిచ్చి పెళ్ళిచేద్దా మనుకున్నది వాళ్ళూ, మేము అనుకున్నమాటేకదా? అసలు రెండు మూడేళ్ళ నుంచి నువ్వు ఉద్యోగంలో చేరినదగ్గర్నుంచి ఎప్పుడు చేసుకుంటా వంటూ పోరుతునే వున్నాడుకదా! అలాంటిది వున్నట్టుండి యింకో సంబంధం చూసుకున్నారు కుదుర్చుకున్నాక ఓ కార్డుముక్క వ్రాసిపడేశాడు మావయ్య పోనీ ముందన్నా మీ అభిప్రాయం ఏమిటని? అడగలేదు సంబంధం చూసేముందు పోనీ, ఆడపిల్ల వాళ్ళకే అంత టెక్కయితే మనకేం? ఈ మాత్రం సంబంధం దొరకదనా మనం బెంగపెట్టుకోవాలి"

నా ఒళ్ళు మండిపోయింది సుమా! అసలు మీ నాన్నగారయితే ఈ పెళ్ళికే వెళ్ళొద్దన్నారు ఎవరూ రాకపోతే మన మేదో ఏడుస్తున్నాం అనుకుంటారని వచ్చాను అత్తయ్య మాటలు విన్నావా? పోట్లాటకు వచ్చావుట పోట్లాటకు రావల్సిన అవసరం నీ కేమిటి? ఈ సృజన లాంటివాళ్ళు లక్షమంది దొరుకుతారు


అమ్మ చెప్పిన మాటల్లోనూ నా సందేహం తీర్చేది ఒక్కటిలేదు నా పజిల్ సాల్వ్ కాలేదు నిజమే సృజన నా భార్య అని పుట్టినప్పటి నుంచి మొన్నటి వరకు అందరూ అనుకున్నమాటే! అదీనాడు ఎందుకిలా తయారయింది అవ్వాల్సిన అవసరం ఏం వచ్చింది? పోనీ ఈ వరుడు నాకన్నా పెద్ద ఉద్యోగస్తుడా, ఆస్థిపరుడా, అందగాడా అంటే అదీ లేదు! మరి?

అదిసరేనమ్మా! అసలు వీళ్ళిలా ఎందుకుచేసినట్టు?. '

'అదేరా సరిగా తెలియటంలేదు .. నే నడిగితే మన మేదో సృజన కోసం కొట్టుకుపోతున్నాం అనుకుంటారని అడగలేదు. వాళ్ళంత తిక్కలేనట్టుంటే, మనమూ అలాగే వుండాలి. మీ అత్త మావయ్య మాటలనిబట్టి 'ఎన్నాళ్ళుంచుతాం పిల్లని' అంటూ ఏదో మాట్లాడారు...

ఆ మాట అర్ధమేమిటో నాకు బోధపడలేదు . '

'సృజనేమనలేదా? ఒప్పుకుందా?" ఆత్రుతగా అడిగాను.



అసలు సృజన పట్టుదలవల్లే ఈ పెళ్ళి జరుగుతూందట' సుబ్బలక్ష్మి అంది 'బావ తప్ప యింకే మగాడు లేడా నన్ను పెళ్ళాడటానికి' అందిట సృజన వాళ్ళమ్మతో '

నిజంగా . సృజనందా అలా!" తెల్లబోయాను

"ఊ అందుకే మావయ్య వెంటనే పై సంబంధం చూసాడట!"

ఏమే కాంతం రాజు వచ్చాడుట ఏడి? మా దూరపు వరుస బంధువొకావిడ గదిలోకి రావటంతో సంభాషణ ఆగిపోయింది అవిడ నన్ను నఖశిఖపర్యంతం పర్యవేక్షించింది జీతం వగైరాలు ఆరా తీసింది విసుగ్గావున్నా బాగుండదని ఓపిగ్గా చెప్పాను జవాబులు

'అదేమిటి కాంతం' నిక్షేపంలాంటి మేనరికం వదిలి పై సంబంధం చూసాడు రాఘవ రాజా లాంటి మేనల్లుడు ,

అక్కడ్నుంచి మెల్లగా జారుకుని బాత్‌రూమ్‌లోకి జొరపడ్డాను స్నానం చేస్తున్నంతసేపూ నా మనసు మనసులో లేదు . అమ్మ చెప్పిన మాటలు విన్నాక నా సందేహం తీరకపోగా మరిన్ని ప్రశ్నలు పుట్టాయి సృజన వేరే సంబంధం చూడమందిట' బావ తప్ప మరో మగాడు లేడా అందిట సృజన . సృజనిలా ఎందుకంది? హఠాత్తుగా సృజనిలా ఎందుకు మారింది? చిన్నప్పటినుంచి అందరూ అనుకునే మాట కాస్త జ్ఞానం వచ్చిన దగ్గర్నుంచి యిద్దరం వింటూనేవున్నాం అందరూ 'మొగుడు మొగుడు' అనటం అది సిగ్గుపడటం నాకు తెల్సు అలాంటిది హఠాత్తుగా సృజన నన్ను మొగుడుగా అంగీకరించకపోవటానికి కారణం ఏమిటో? అకస్మాత్తుగా నామీద అయిష్టత ఎందుకొచ్చింది? అందరికీ రాజాలా కన్పించే నాలో ఏం లోపం కనిపించి యింకొకరిని వెతుక్కుంది? సృజనకు నేనంటే యిష్టంలేనట్టు యిప్పటి వరకు ఏ సందర్భంలోనూ తెలియదు. పైగా నేనంటే ప్రేమభిమానాలు, గౌరవం వున్నదన్నట్లే అనేక సందర్భాలలో వ్యక్తపరిచినట్టు గుర్తు... పోనీ, ఏ ప్రేమో వ్యవహారమో అనుకోవటానికి వీల్లేదు . . మావయ్య కుదిర్చిన సంబంధమే యిది..

ఒళ్ళు రుద్దుకోకుండా - నీళ్ళన్నీ పోసేసుకుంటున్నానన్న సంగతన్నా గుర్తురాలేదు – బాల్చీలో నీళ్ళన్నీ అఖరయ్యేవరకు

ఇదేమిటో సృజనను అడగాలి నన్నింత అవమానపరచడానికి కారణం ఏమిటో సృజననే అడగాలి. అవమానంకదూ! చిన్నప్పటి నుంచి అనుకున్నది ఉద్యోగంలో ప్రవేశించిన దగ్గర్నుంచి రోజుకో ఉత్తరం వ్రాసి ప్రాణాలు తీసేవాడు మావయ్య యించుమించు సృజన నా భార్య అయిపోయిందన్న దృష్టితో వున్న నన్ను... .. యిలా యీనాడు.. ..... నేనేదో చచ్చుదద్దమ్మని, చేతకానివాడిని అన్నట్టు నన్ను కాదని యింకొకరిని చేసుకుంటుందా? మగాడన్న వాడికి యింతకంటే యింకేం అవమానం కావాలి? నేను చేసిన నేరం ఏమిటి?

మొహంమీదే అడిగి తేల్చుకుంటాను

ఆవేశంగా గబగబా ఒళ్ళు తుడుచుకుని, బట్టలు కట్టుకుని పైకి వచ్చాను గదిలోకి వెళ్ళి తల దువ్వుకున్నాను . గదుల్లో ఎవరూలేరు అంతా పందిట్లో చేరారు. ఇదే మంచిసమయం

నెమ్మదిగా గదులన్నీ వెతుక్కుంటూ మావయ్య కచేరి గదిలోకి వచ్చాను సృజన వుందక్కడ చుట్టూ పెట్టెలు, ప్రక్క చుట్టలమధ్య పెట్టెమీద కూర్చుని పత్రిక చదువుతోంది.

ప్రొద్దుటే పెళ్ళికూతుర్ని చేసినట్టున్నారు

తలంటుకుని వదులుగా వేసుకున్న జడ, తలనిండా చామంతి పూవులు, కళ్యాణబొట్టు, కళ్ళకి కాటుక, కాళ్ళకి పారాణి, మొహంలో ఏదో కాంతి 'పెళ్ళికళ' అంటే యిదేకాబోలు!

ఎంతో అందంగావుంది! ఈ అందం అనందం .. . అంతా నాకు సంబంధించినది కాదుకదా!

సృజన ప్రక్కన పెళ్ళికొడుకుగా కూర్చోవలసిన నేను పరాయివాడిలా ఎదుట నిలబడ్డాను నాకేమిటో దిగులనిపించింది

నేనెవర్ని యిక్కడ? ఎందుకుసిగ్గులేకుండా పౌరుషం, అభిమానం లేకుండా ఈ పెళ్ళికెందుకొచ్చినట్టు? వెంటనే సృజనకు కనబడకుండా వెనుదిరిగిపోవాలనిపించింది కానీ మనసులో ఏ మూలో అసలు సంగతి తెల్సుకోవాలన్న కుతూహలం నన్ను కదలనీయలేదు మరో అడుగు ముందుకువేసాను. నా పిచ్చికాని

ఆంధ్రసచిత్రవారపత్రిక

ట్రయిలర్! కొత్త సీరియల్స్

★ మల్లాది వేంకటకృష్ణమూర్తి మనోహర మనోజ్ఞ సీరియల్
★ మన్నెం శారద "సూపర్ హీరో" జీవితానికి అద్దం పట్టే నవల
★ డా. కొత్త రవీంద్రబాబు సరికొత్త సీరియల్!

★ సాహిత్య హంతకోపాఖ్యానం
★ దొంగల రాజ్యంలో....
★ భలేపెళ్ళి

మూడు గొప్ప హాస్యరసభరిత సూపర్ సీరియల్స్

ఆంధ్రసచిత్రవారపత్రిక ఆదిపత్రిక
అది మీ అందరి పత్రిక

యిప్పుడు అసలుసంగతి తెల్సుకునిమాత్రం ఏం చేయాలని నా ఉద్దేశ్యం?

యింకో కొన్నిగంటలలో శాశ్వతంగా పరాయిదయిపోతుంది సృజన

యింకిప్పుడు కారణం తెలుసుకుని ఏం చేయగలను?

ఇదేమన్నా సినిమానా పీటలమీద పెళ్ళికొడుకుని లేవదీసి నేను కూర్చోవటానికి

ఎటూ తేల్చుకోలేనిస్థితిలో అలాగేవుండిపోయాను

అంతలో చివుక్కున తలెత్తింది సృజన నన్ను చూసింది ఒక్కక్షణం బిత్తరపోయింది మొహం నల్లబడింది బహుశా తన పెళ్ళికి నేను వస్తానని అనుకునివుండదు ఏదో తప్పుచేసినదానిలా తలవంచుకుని నిలబడింది యింక వెనక్కివెళ్ళే ఉపాయం లేక ముందుకు అడుగువేసాను అలా యిద్దరం ఒకరికెదురుగా ఒకరు నిలబడ్డాం కొన్ని నిమిషాలు ఆ సన్నివేశం యిద్దరికీ యిబ్బందిగానేవుంది ఆఖరికి సృజనే తల ఎత్తి చిరునవ్వు నవ్వింది ఎప్పుడొచ్చావు బావా? అంది అతిమామూలుగా ఆ ప్రశ్నకి జవాబు అనవసరం

సృజనా' అన్నాను నా గొంతులో భావం కనిపెట్టి సృజన కలవరపడుతూ చూసింది అటుపక్కకి ఆమె చూపులననుసరించి నేను చూసాను ఆ గదిలో వున్నది మేమిద్దరమే కాదు ఎవరో ఆమె అటుతిరిగి కూర్చుని ఒళ్ళో చంటిబిడ్డకి పాలిస్తుంది నయమే అనుకున్నాను గొంతులో ప్రశ్నని మళ్ళీ లోపలికి పంపేసాను

కూర్చో బావా'' అంది సృజన పట్టిపట్టి చూస్తున్న నా చూపులని తప్పించుకుంటూ ఎటో చూస్తోంది సృజన బరువుగా గడుస్తున్నాయి నిమిషాలు

ఉద్యోగం బాగుందా? హైద్రాబాదు మారుస్తారని విన్నానే

సృజనే నయం ఏదో ఒకటి మాట్లాడుతోంది సృజన ప్రశ్నలకి జవాబియవల్సింది లేనట్లు ఆ గదిలోంచి ఆ చంటిపిల్ల తల్లి వెళ్ళటంకోసం ఆత్రుతగా చూస్తున్నాడు

'ఏం బావా మాట్లాడవు? అమ్మా, నాన్న నువ్వు రావటం చూసారా? అత్తయ్య వచ్చింది చూసావా? తలూపాను

హమ్మయ్య' ఆమె పిల్లాడిని పడుకోబెట్టి గదిలోంచి వెళ్ళిపోయింది బారం దిగినట్టు నిట్టూర్చాను ముందుకు వంగాను

సృజనా'

సృజన అడగబోయే దాడికి సిద్ధపడినట్టు ధైర్యంగా ముఖంలోకి చూసింది

సృజనా' ఏమిటిది?

ఏమిటి బావా? నవ్వింది

అదే దీ నర్థం ఏమిటి? ఎందుకిలా చేసావని అడుగుతున్నాను?

నా కళ్ళు నాకు తెలియకుండానే ఎర్రబడివుంటాయి మాటల్లో కరినత్వం వచ్చింది

ఏం చేసానుబావా? అమాయకంగా ముఖంపెట్టింది

ఆమె కళ్ళల్లో యిందాకటి కంగారు, బెదురు లేదు కొంటెగా మెరుస్తున్నాయి ఆమె పెదవుల్లో చిన్న నవ్వు తొంగిచూస్తోంది ఆ నవ్వులో ఏదో సాధించా నన్న గర్వం తొంగిచూస్తున్న బావం కన్పిస్తూంది నా ఒళ్ళు మండింది ఆమె మొహం చూస్తుంటే

'సృజనా' నటన చాలు జవాబుచెప్పు

అదేచూపుతో అదే నవ్వుతో తల ఎగరేసింది సృజన

ఏం అడుగుతున్నావో తెలియకుండా జవాబేం చెప్పను బావా?

నన్ను రెచ్చగొడ్తూంది ఏం తెలియనట్టు నటిస్తూంది స్పష్టంగా నా నోట నేను నెందుకు పెళ్ళాడటంలేదు అని అడిగించాలని చూస్తూంది అంత తేలికగా బైటపడతాననుకుంది కాబోలు ఘాటుగా దులిపేద్దామనుని నోరు తెరిచాను

అమ్మా తల్లీ - పెళ్ళికూతురా యిక్కడ వున్నావు వెతికి వెతికి చస్తున్నాం' అంటూ ఓ అరడజనుమంది అమ్మాయిలు స్నేహ బృందం కాబోలు బిలబిలలాడుతూ లోపలికి వచ్చారు

ఆ క్షణంలో నా కెంతో కోపం వచ్చింది దాంతోపాటు ఏదో నీరసం, నిస్పృహ వచ్చాయి బయటకు వెడుతూ ఒక్కసారి సృజన మొహంలోకి చూసాను వాళ్ళతో మాట్లాడుతూనే సృజన నావంక చూసోంది ఇప్పుడా చూపులో యిందాకటి కొంటెతనం, గర్వం లేదు ఆ స్థానే ఏదో బాధ తొందరపడ్డానేమో నన్న పశ్చాత్తాపమో తప్పుచేస్తున్నానన్న బావంతో నొమలినపడినట్లనిపించింది క్షణం నా ఊహేమో' తల త్రిప్పుకుని గబగబా వెళ్ళిపోయాను

ఆ పగలంతా ఎన్నివిదాల ఎన్నిసార్లు ప్రయత్నించినా సృజనను ఒంటరిగా పట్టుకోలేకపోయాను సంగతి తెల్సుకోవాలన్న నా ఆఖరికోరికకి స్వస్తి చెప్పక తప్పలేదు

రాత్రి సృజన శాశ్వతంగా పరాయిదయిపోయింది సృజన మెడలో అతను మూడు ముళ్ళు వేస్తుంటే ఏదో పోగొట్టుకున్నానన్న బావం నన్ను కృంగదీసింది అందరితోపాటు యిన్ని అక్షంతలిచ్చారెవరో నా మనసులో కోరికలు ఆశలు లాగే నా చేతిలోంచి నాకు తెలియకుండానే అక్షింతలు జారిపోయాయి

ఆ రాత్రే ప్రయాణం అయ్యాను ఎవరు చెప్పినా వినకుండా' అపును యింకేముందక్కడ?

* * *

చాలా రోజుల తర్వాత సృజన పెళ్ళయి రెండేళ్ళపైన అయింది సృజనకు ఏడాది కొడుకని అమ్మవాళ్ళదగ్గర అప్పుడప్పుడు సంగతులు వినటంతప్ప నేను తర్వాత సృజనను చూడలేదు

సృజన పెళ్ళయ్యాక నాకు రాజా లాంటి సంబంధాలు చాలా వచ్చాయి ఏం ఎందుకురావు? అంతో యింతో చదువు మంచి ఉద్యోగం వున్న మొగాడికి సంబంధా లేం కొదవ! కానీ ఏమిటో యింకా ఈ రాజాగారి జీవితంలోకి యింకా ఏ రాణీగారు ప్రవేశించలేదు

మొదట్లో జరిగిన పరాభవాన్ని దిగమింగటంతో గడిపాడు

మరి కొన్నాళ్ళు ఏదో నిర్లిప్తత అవహించి వెనక్కు నెట్టాను పెళ్ళి యింట్లోవాళ్ళ బలవంతంవల్ల చూసినవి కొన్ని నాకు నచ్చక, కొన్ని

## టిట్ ఫర్ టాట్

(22) కొంచెమేనా ''తడి'' లేకపోతే నేనేం చెయ్యలేను! (22)

### మరికొన్ని వాగ్బాణాలు

''ఆ'తడే' నాకుంటే ఈ 'తడి' దగ్గరికెందుకొస్తానండీ?''

–ఎం. ఎస్. సింహం (మండపేట)

''ఇప్పటికే తడిసి మోపెడంతయ్యింది. ఇంకా ఏం తడి?''

–వి. వి. సుబ్బయ్య (నాయుడుపేట)

''పోనీ 'తడి' వుందే అనుకో, గారంటీగా పనైపోతుందా?''

–పి. శివాజి (హైదరాబాద్)

''అడిగిన వాళ్ళందరినీ 'తడిపి' నేను ఎండిపోయాను!''

–వేమూరి మాధవ (సికింద్రాబాద్)

వాళ్లకు నచ్చక... అలా అయి ప్రస్తుతం యింకా ఒంటరిగానే మిగిలాను.

ఆ రోజు... శలవు రోజు. ఏం తోచలేదు... బయటకి వెడదామంటే వర్షం!! క్రొత్త పుస్తకాలేమి కనబడలేదు. పేపరన్నా రాలేదు. ఆ రోజు టైమ్ ఎలా గడపాలో తెలియక పుస్తకాల అలమరా వెతికాను..... ఏదన్నా చదవనిది కనబడదానని చూస్తుంటే 'తెగిన తీగలు' అన్న నవల చూసాను. అది నాదికాదు. ఎలా వచ్చిందో అంతకంటే గుర్తురాలేదు.... అసలు నాకు తెలుగు పుస్తకాలు చదవటం అలవాటు లేదు. బహుశా పద్మజదయి ఉంటుంది. ఆర్నెల్ల క్రితం పురిటికి యింటికి వెడుతు మధ్యలో నా దగ్గర ఓ రోజు ఆగి వెళ్లింపి. మరిచిపోయి ఉంటుంది బహుశా, అలమరాలోకి ఎలా వెళ్లిందో!!

సరే, కాలక్షేపానికి ఎలా ఉంటుందో చదివి చూద్దామనిపించి రచయిత పేరు చూసాను. మంచి పేరు ప్రఖ్యాతులున్న నేటి రచయిత బెహరా వెంకట సుబ్బారావు. అంతే చదవనారంభించాను. పేజీలు తిరుగుతుంటే పరవాలేదనిపించింది.

హీరో, హీరోయిన్ చిన్నతనం రోజులు చదువుతుంటే సృజన హఠాత్తుగా గుర్తువచ్చింది.... సృజన నేను.... ఎంత వద్దనుకున్నా ఆ రోజులు కళ్ళ ముందు మెదిలాయి. నిట్టూర్చాను.

పుస్తకం సగం చదివేసరికి... హఠాత్తుగా ఇన్నాళ్ళ నుంచి నన్ను వేదిస్తున్న సమస్యకి మెరుపులా జవాబు తట్టింది. ఆ క్షణాన ఆ కథలో నాయిక స్థానంలో సృజన నిల్చుంది... సందేహం నివృత్తి అయింది.

సృజన నన్ను కాదనటానికి యిదేనా కారణం? యిదే అయి ఉంటుంది బహుశా!! సృజన నన్ను ఎంత పొరపాటుగా అర్థం చేసుకుంది. ఎంత తొందరపడింది. సృజన నన్ను అపార్థం చేసుకుంది.

సృజన అలా ఆలోచిస్తుందని నేనూహించలేకపోవడం నా తప్పేనేమో!! పొరపాటు పడ్డానేమో! తెగేవరకు లాగాను తాడు.

....నిజమే

సృజన నిశ్చయంగా నాదేనన్న నమ్మకంతో సృజనకాని, మావయ్యకాని నన్ను కాదనరన్న నమ్మకంతో అభిమానిని అయిన సృజనతో చెలగాటం ఆడాను.... చెలగాటం అని యిప్పుడనుకుంటున్నాను. కానీ అప్పుడది వినోదం.

పదిసార్లు అడిగించుకుంటూ అడిగిన దానికి తిన్నగా సమాధానం ఇయ్యకుండా వాళ్ళని సందిగ్ధావస్థలో పెట్టి వాళ్ళ మొహాలు చూసి మనసులో ఆనందించే వాడిని.

పాపం మావయ్య నేను ఉద్యోగంలో ప్రవేశించిన దగ్గర్నుంచి వారానికో ఉత్తరం వ్రాసేవాడు. శలవులకు వెళ్లినప్పుడు – 'ముహూర్తం ఎప్పుడు పెట్టించమంటావ్?' అంటూ వేధించేవాడు.

రెండేళ్లు ఏదీ తిన్నగా, చెప్పకుండా డొంక తిరుగుడు సమాధానం చెప్పి తప్పించుకునే వాడిని. ఓ రెండు మూడేళ్ళు కాలయాపన చేయాలన్నది నా ధ్యేయం.... దానికి కారణాలు వాళ్ళకి చెప్పకుండా ఏవేవో చెప్పి వాళ్ళను ఏడిపించేవాడిని.

ఓసారి మావయ్య గట్టిగానే నిలేసాడు. "ఏరా ఎన్నాళ్ళిలా అడిగించుకుంటావు?... ఏదో ఒకటి చెప్పు. నువ్వు చేసుకుంటావా? లేదా వేరే సంబంధం చూసుకోమంటావా?" అప్పటికి ఓ పదిసార్లయినా ఈ విషయం ఎత్తిన మావయ్య ఆ రోజు కాస్త గట్టిగానే అడిగాడు.

"ఓ ... చూసుకో... చూసుకో... నేను కాక మరింకెవరు నీ కూతుర్ని పెళ్ళాడతారో నేనూ చూస్తాను. పోనీ ఏదో మావయ్యవు... బ్రతిమాలుతున్నావుకదా ఆలోచిస్తున్నాను." ఫోజుపెట్టి అన్నాను.

సృజన తీక్షణంగా చూసింది.

ఉడుక్కుంటోందని నవ్వుకున్నాను మనసులో.

"పోనీలేరా, దానికి తగ్గవాడు దానికి వస్తాడులే..." నవ్వుతూ అన్న మావయ్య మాటల్లో నిష్ఠూరం వినిపించింది.

"ఆ చూడు!! తగ్గవాడిని. నన్నెందుకిలా బాధపెడతావు... వచ్చినప్పుడల్లా పెళ్లి, పెళ్లి అనే మాట తప్ప యింకోటి మాట్లాడవు... అలా అయితే రానేరాను... చూడు బాబూ సంబంథం చూడు... అలా అయినా కొన్నాళ్ళు నా జోలికి రావు... అప్పటికయినా నీ కూతురికి నేను తప్ప మరొకడు దొరకడని తెల్సుకుంటావు..." పెళ్లి కొడుకు దర్పంతో టెక్కుగా అన్నాను.

"ఒరేయ్ నిజంగానే అంటున్నావా?" మావయ్య గాబరా!

"ఊరుకోండి, అతనేదో తమాషాగా అంటుంటే..." అత్తయ్య నమ్మకం.

సృజన చివుక్కున లేచి లోపలి గదిలోకి వెళ్లిపోయింది. సృజన మొహం చూస్తూ బాగా ఏడిపించానని సంతోషించాను.

"కట్నం కావాలేమో అల్లుడికి....." అత్తయ్య ఎలాగైనా నా మనసులో ఉద్దేశం లాగాలని ప్రయత్నిస్తూంది.

"ఏం వద్దేమిటి? మేనల్లుడు కనుక ఎగవేద్దామనుకుంటున్నారులా ఉంది. అదేం కుదరదు. పదిహేను వేలు కూడబెట్టాల్సిందే!!" అలా ఏ సంగతి తేల్చి చెప్పకుండా మాట తేల్చేసి నవ్వులాటలోకి దింపే వాడిని.

మావయ్య యింకేమనాలో తెలియక విసుక్కుంటూ వెళ్లిపోయాడు.

మర్నాడు ఉదయం నా గదిలోకి వచ్చింది సృజన. మావయ్య ఆఫీసుకి, అత్తయ్య వంటింట్లోను, పిల్లలు స్కూలుకి వెళ్లారు. వస్తూనే నా ఎదుట నిల్చుంది. ఆమె ముఖం చూస్తుంటే రోజులా బాతాఖానీకు రాలేదని తెలుస్తూంది.

"బావా!!" అంది అదోలా సీరియస్‌గా.

"ఓయ్" అన్నాను రోజూలాంటి హాస్య ధోరణిలో

"నిన్ను ఓ సంగతి అడగాలని వచ్చాను."

"ఓ అడుగు. ఒకటేం ఖర్మ ఓ వందో లక్షో అడుగు." నవ్వుతూ పుస్తకం పక్కన పెట్టి తలగడా మీద చెయ్యి ఆన్చి శేషశాయిలా విలాసంగా



## రజనీకాంత్ అలవాటు!

బస్సు కండక్టరుగా జీవితాన్ని ఆరంభించి సినీస్టార్ అయిపోయిన రజనీకాంత్ ఒంటరిగా వుండటానికి యిష్టపడతాడట.

షూటింగ్ పూర్తయిన వెంటనే ఏ పార్టీలకు, షికార్లకు వెళ్లకుండా నేరుగా యింటికెళ్లిపోతాడట బుద్ధిగా! కొంతసేపు పిల్లల్తో, భార్యతో కాలక్షేపం చేసి రాత్రి 9.30కల్లా అందర్నీ (పెళ్లాంతోసహా) నిద్రబుచ్చి లైట్లన్నీ ఆర్పేసి ఒక్క డిమ్ లైటుమాత్రం వేసుకొని కూర్చుంటాడట ఒంటరిగా. ఊరికే కూర్చుంటాడనుకుంటున్నారా? లేదు... ఎంచక్కా మందుకొడుతూ కూర్చుంటాడట కాసేపు తను రజనీకాంత్‌నని మరచిపోయి. అదొక ఆనందం మరి!

# టూలేట్

పడుకున్నాను

"హాస్యంకాదు సరి అయిన జవాబు చెప్పాలి"

"బాగుంది అడక్కుండానే ఏం సమాధానం చెప్పమంటావు? యింతకీ దేవీగారీవేళ ఈ అపరకాళి అవతారం ఎందుకు ఎత్తినట్లు తమరు ముందుగా కుర్చీలో ఆసీనురాలయి చెప్పరాదా అలా నిలబడితే నా కాళ్ళు నొప్పెడుతున్నాయి"

సృజన కళ్ళు నవ్వబోయి మానేసాయి "బావా!!" అంది మాటలకి తడుముకుంటూ

"బావ సహస్ర నామార్చన చేస్తున్నావేమిటి?" హాస్యం ఆడాను

"అది కాదు నీకు నేనంటే"

సృజనేమి అడగటానికి వచ్చిందో అర్థమయింది నాకు అలా సృజనను చూస్తుంటే చిన్నప్పటిలా పలక పుల్లలు దాచి, పుస్తకాలు చింపేసి, చేసిన లెక్కలనిండా యింకు పులిమి మేష్టారు చేత చివాట్లు తినిపించి, ఆటల్లో చేరుకోకుండా ఎడిపించి, జడ పట్టుకు గుంజి రక రకాలు ఎడిపించడాలు చేసి సృజన మొహం చూస్తుంటే ఘనకార్యం చేసినట్లు ఫీలయ్యే ఆ నాటి బాల్య ప్రవృత్తి నాలో తొంగి చూసింది ఆ క్షణాన

నేనంటే రెట్టించాను

యిష్టముందా లేదా? ఒక్క మాటలో జవాబు చెప్పు సూటిగా చూస్తూ అడిగింది

బాగుంది యిష్టమంటే యిష్టంలో ఎన్ని రకాలు నాకు చెగోడీలు యిష్టమా కాదా అన్నంత సులువుగా

నా జవాబు పూర్తయ్యే లోపలే అత్తయ్య క్రింద నుంచి కొంప మునిగి నట్టు కేకలు పెట్ట సాగింది పాపం అత్తయ్యకి నేను, సృజన ఒంటరిగా రెండు నిమిషాలుంటే అనుమానం నా జవాబుకి ఆరాటంగా కొన్ని క్షణాలు ఎదురు చూస్తూ నిలిచిన సృజన అంతకంతకి అత్తయ్య పిలుపులు ఎక్కువవడంతో వెళ్ళిపోక తప్పలేదు తర్వాత మళ్ళా మధ్యాహ్నం నా చేత జవాబు చెప్పించటానికి ప్రయత్నించింది నేనిక్కడ అంత సులువుగా దొరుకుతానా . అంత సులభంగా బయట పడతానా?

ఆ శెలవుల తర్వాత ఇలా పదిహేను రోజులకే పెళ్ళి శుభలేఖ హు సృజ నెంత తొందర పడింది. నా జాప్యాన్ని మరోలా అర్థం చేసుకుంది

ఉద్యోగంలో ప్రవేశించి కాస్త కాలు చెయ్యి కూడదీసుకోకుండానే పెళ్ళేంటి? సృజన ఎక్కడికి పారిపోతుంది? కాస్త యింటికి కావల్సినవి, నా హోదాకు సరిపడ్డట్టు నాల్గూ అమర్చుకోకుండా పెళ్ళాడేస్తే తర్వాతింక నాల్గు అమరటం ఒట్టి మాట! కొత్త పెళ్ళాంతో షికార్లు తిరగటానికి కారు లేకపోయినా కనీసం స్కూటరైనా వద్దా యివన్నీ అమరటానికి కనీసం రెండేళ్ళు కావాలి మావయ్య మేనల్లుడే కదా?యింటరు చదువుతో చాలించి కూతుర్ని అంటగడదా మన్న ఎత్తులో ఉన్నాడు నా పెళ్ళానికి డిగ్రీ ఉండపోతే ఎలా? అందుకే బి ఏ లో చేర్పించ మన్నాను నా కొచ్చే వెయ్యి రూపాయలు కలకత్తా లాంటి మహా పట్నంలో ఏమూల? మా కంపెనీ బ్రాంచి కలకత్తాలో పెడతారని ఏరియా మేన్‌జర్‌గా నన్ను వేస్తారని వార్తలు నే ననుకున్నవన్నీ జరగాలంటే తప్పకుండా రెండు మూడేళ్ళు వాయిదా వెయ్యాలి

అప్పట్లో నా ఊహలను ఉన్నదున్నట్లు చెప్పకుండా పెళ్ళి కొడుకు టీవీ చూపిస్తూ వాళ్ళందరినీ సందిగ్ధంలో పడేస్తూ వినోదించడం కాలయాపనకి మాత్రమే! నా ఆలోచనలని ఎవ్వరికీ చెప్పక పోవటం నా తప్పేనేమో!

యిప్పుడింక ఎవరికి చెప్పాలి? సంజాయిషీ ఎవరడిగారు? ఆ పెళ్ళి నాటి సృజన కళ్ళతో గర్వానికి అర్థం ఈ నాడు బోధపడింది దెబ్బ తీసానని, బదులు చెప్పానని ఆ చూపులకు అర్థం

ప్చ్! సృజన ఎంత తొందర పడింది ఎంత తొందర పడింది! లేదు లేదు నేను తొందర పడలేదు అదే అనర్థం అయింది యిప్పుడింక ఏం లాభం? టూలేట్ నిట్టూర్చాను ●


నూతన యవ్వనంపొందండి! సంతానవంతులుకండి
చర్మవ్యాధులు నుండి విముక్తులుకండి!



వాస్త ప్రయోగము వలన కలిగిన నరముల బలహీనత, అంగము చిన్నదగుట అవసర కాలమందు అసంతృప్తి దాంపత్య సుఖం లేక పోవుట సంతానము లేకపోవుట, ఉబ్బసం, సొరియాసిస్ పొడలు, పురద, తెలుపు (బొల్లి), నలుపు, ఎరుపు మచ్చలు, రసిపుండ్లు, ఎముసంబంధమైనవ్యాధులు ష్పలా, మూలశంకలు, స్త్రీలకుసుమ వ్యాధులు బ్లడ్‌ప్రషర్, పక్షవాతము, మేహపొడలు సమస్త దీర్ఘ వ్యాధులకు, చర్మవ్యాధులకు ఆయుర్వేద చికిత్స, పోస్టు ద్వారా కూడ చికిత్స కలదు

ప్రతినెల క్యాంపులు :-

ప్రతినెల క్యాంపులు:

రాజమండ్రి 1,16 తేదీలలో "అశోకాలాడ్జి", కోటగుమ్మంవద్ద,
కాకినాడ 2,17 తేదీలలో "వీనస్ AC లాడ్జి", కల్పనాటాకీస్‌ఎదుట
భీమవరం 3,18 తేదీలలో "షణ్ముఖలాడ్జి"
ఒంగోలు 9 వ తేదీ "హోటల్ పూర్ణిమ" AC, బస్టాండ్ దగ్గర
ఖమ్మం 25 వ తేదీ "హోటల్ కిన్నెర" AC, బస్‌స్టాండ్‌దగ్గర

Note ప్రతికేంద్రంలో ఉ॥ 10-00 గం॥ నుండి రాత్రి 10-00 గం॥ వరకు పైతేదీలు మినహా మిగిలిన దినములలో డాక్టరుగారు గుడివాడలోని క్లినిక్‌లో వుంటారు

SHAH.

డా॥ డి. మార్కండేయులు
ఆయుర్వేదభిషక్, సెక్స్ & స్కిన్ స్పెషలిస్టు
పార్కురోడ్, గుడివాడ-521301 * ఫోన్స్: 2522 & 2540.



హర్రీఅప్... హర్రీఅప్ మీకాపీలు నేడేరిజర్వ్‌చేసుకోండి!

జులై మొదటివారం విడుదల!...





అధర్మం విశ్వరూపం ప్రదర్శిస్తున్నవేళ ధర్మ సంస్థాపన కోసం "కల్కి" రూపుదాల్చిన ఒక యువ సాహసి ధీరోదాత్త గాథ!....

Bhavani

(డైరెక్టు నవల)
కల్కి

ఈ దశాబ్దపు రైటర్ అద్భుతసృష్టి



జి.వి. అమరేశ్వరరావు
పవర్ చైతన్య
(ఆంధ్రప్రభవీక్లీసీరియల్)

డా॥ సి. ఆనందారామం
రౌపటిమహిళ
(ఆంధ్రపత్రికసీరియల్)

శ్రీ గాయత్రీ పబ్లికేషన్సు
3/55 అజిత్‌సింగ్ నగర్ విజయవాడ-520015